## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:241 | ఆదివారం మార్చి 29, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రధాని పదవి పోతుందన్నారు..

## మోదీ చెప్పిన 'నోయిడా నమ్మకం' ఏంటీ?

ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ (గ్రావీ వీశీఙఱ) మాట్లాడారు. "గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను.

- 1988: అప్పటి సీఎం వీర్ బహదూర్ సింగ్ నోయిడా వెళ్లిన కొద్ది రోజులకే పదవి కోల్పోయారు.
- వరుస ఘటనలు: ఆ తర్వాత ఎన్‌డీ తివారీ (1989), ములాయం సింగ్ యాదవ్ (1995), మాయావతి (1997), కల్యాణ్ సింగ్ (1999) వంటి వారు కూడా నోయిడా పర్యటనల తర్వాతే అధికారానికి దూరమయ్యారు.
- రాజ్‌నాథ్ సింగ్: నోయిడా-ఢిల్లీ ఫ్లైవేను నోయిడా నుంచి కాకుండా, భయంతో ఢిల్లీ వైపు నుంచే ప్రారంభించారు.
- అఖిలేష్ యాదవ్: ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని హాజరైన సదస్సుకు కూడా నోయిడా వెళ్లకుండా గైర్హాజరయ్యారు. బాధితులను కలుసుకోవడానికి వారిని లక్నోకే పిలిపించుకున్నారు.

పేజి 2లో ▶



# డీఎంకే-కాంగ్రెస్ సీట్లు ఫిక్స్.

## స్టాలిన్ పోటీ ఎక్కడినుంచంటే..?



2లో..

- వీసీకే: 8 సీట్లు
- వామపక్ష పార్టీలు: చెరో 5 సీట్లు
- ఎండీఎంకే: 4 సీట్లు
- ఎంఎంకే, ఐయూఎంఎల్: చెరో 2 సీట్లు
- ఎంజేకే, ఎస్‌డీపీఐ: చెరో 1 సీటు
- ఎం.కె. స్టాలిన్ (ముఖ్యమంత్రి): కొలతూర్ నియోజకవర్గం.
- ఉదయనిధి స్టాలిన్ (డిప్యూటీ సీఎం): చెపాక్-ట్రిప్లికేన్ నియోజకవర్గం.

# బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై అమిత్ షా 'ఛార్జ్‌షీట్'

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. టీఎంసీ (ఌవీజ) ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేంద్రమంత్రి అమిత్ షా 'ఛార్జ్‌షీట్' విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్ షీట్‌లో పేర్కొన్నారు.



2లో..

# అమరావతి చట్టబద్ధతపై తీర్మానం..

## సభలో ప్రవేశపెట్టిన సీఎం

- సీఎం చంద్రబాబు: సభ ప్రారంభం కాగానే అమరావతిపై తీర్మానాన్ని ఆమోదం కోసం ప్రవేశపెట్టారు.
- మంత్రి నారాయణ: 2015లో ల్యాండ్ పూలింగ్ ద్వారా 29 వేల మంది రైతులు సుమారు 34,400 ఎకరాల భూమిని ఇచ్చారని, ఎన్ని దుష్ప్రచారాలు జరిగినా రైతులు వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు.
- మంత్రి అచ్చెన్నాయుడు: విభజన నష్టాన్ని పూడ్చడం చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు నమ్మారని, అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.




అమరావతి: రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తీర్మానం చేసేందుకు రాష్ట్ర శాసనసభ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఉదయం సభ ప్రారంభం కాగానే.. తీర్మానాన్ని సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని ఆమోదించాక కేంద్రానికి పంపనున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ఏపీకి శాశ్వత రాజధాని నిర్మాణం అవసరమని సీఎం చంద్రబాబు సంకల్పించారని చెప్పారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిర్ణయాలు మారకూడదన్నారు. అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై సభలో చర్చ కొనసాగుతోంది.

"గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రాన్ని రెండుగా విభజించారు. విడిపోయాక రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. 2015 జనవరి 1న ల్యాండ్ పూలింగ్‌కు నోటిఫికేషన్ ఇచ్చాం. ఫిబ్రవరి నాటికి 34,400 ఎకరాలను 29 వేల మంది రైతులు ఇచ్చారు. వైకాపా నాయకులు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా రైతులు ఎక్కడా తలొగ్గలేదు" అని మంత్రి నారాయణ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.." 2014లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు తెదేపాను గెలిపించారు. విభజన నష్టాన్ని పూరించాలంటే చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందని ప్రజలు నమ్మారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పని చేశారు" అని అన్నారు.

"ఒక ప్రాంతం కోసం కాదు.. రాష్ట్ర ప్రజలందరి కోసమే ఈ రాజధాని నిర్మాణం.

పేజి 2లో ▶



## అమరావతి రాజధానిపై చట్టబద్ధ బిల్లు

- ఇది చారిత్రక సన్నివేశం అన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఉందని వ్యాఖ్య

2లో..

ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం శనివారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లును ప్రవేశపెట్టారు. ఉదయం సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు శాసనసభలో ఈ బిల్లును సీఎం ప్రవేశపెట్టడంతో తీర్మానంపై చర్చ మొదలైంది. తీర్మానంపై 20 మందికి పైగా సభ్యులు మాట్లాడారు.

## ఈ సమాజానికి వైకాపా హానికరం

**: పయ్యావుల కేశవ్**



అమరావతి: రాష్ట్ర భవిష్యత్‌ను నాశనం చేసేలా గత వైకాపా ప్రభుత్వం 3 రాజధానుల నాటకమాడిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్రాన్ని జగన్ రాజకీయంగానే చూశారని మండిపడ్డారు. వైకాపా హయాంలో రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి అయినా సాధించారా? అని ప్రశ్నించారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై చర్చ సందర్భంగా పయ్యావుల మాట్లాడారు.

పేజి 2లో

# ఒకే రాష్ట్రం.. రాజధాని..

## అభివృద్ధి వికేంద్రీకరణ..ఇదే మా విధానం: లోకేశ్



అమరావతి: రాజధాని అమరావతి వల్ల ఎంతో మంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇక్కడి భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు.

పేజి 2లో ▶

## చిన్నారులకు పౌష్టికాహారం

# తొలిముద్ద



2లో

- పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత

## చిన్నారులకు పౌష్టికాహారం

# తొలిముద్ద

మొదటిపేజీ తరువాయి

దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు.

## ఆధునిక రాజ్యం, అనాది నాగరికతల యుద్ధం

ఇబ్న్ ఖల్దూన్, ముకద్దిమా (14వ శతాబ్దం)

2026, ఫిబ్రవరి 28 ఉదయం.. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై భారీ వైమానిక దాడులు చేశాయి. 12 గంటల్లో ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలు, అణుకేంద్రాలు, సైనిక స్థావరాలపై 900 సార్లు బాంబుల వర్షం కురిసింది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ కుటుంబంతో సహా ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం రెండుమూడు రోజుల్లో ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

పాతిక రోజుల తర్వాత.. హోర్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదం అంచున నిలబడింది. 1970లలో వచ్చిన రెండు చమురు సంక్షోభాల కంటే ప్రస్తుత పరిస్థితి దారుణంగా ఉందని అంతర్జాతీయ ఇంధన సంస్థ ప్రకటించింది. ఇరాన్ నౌకాదళం నాశనమైనా, నాయకులు హతమైనా, అణుకేంద్రాలపై మూడుసార్లు దాడులు జరిగినా.. ఆ దేశం ఇంకా పాలన సాగిస్తోంది, పోరాడుతోంది. ఇప్పటికీ అంతర్జాతీయ చర్చల్లో తన నిబంధనలనే విధిస్తోంది.

మార్చి 22న ట్రంప్-- '48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే, ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లను నాశనం చేస్తాం' అని తన 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక వార్నింగ్ ఇచ్చారు. దీనికి ఇరాన్-- 'పర్షియన్ గల్ఫ్ మొత్తం మందుపాతరలతో నింపేస్తామని, చమురు కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేస్తామ'ని గట్టిగా బదులిచ్చింది. తను ఇచ్చిన గడువు ముగియడానికి మరో 12 గంటలు ఉందనగా.. అమెరికా, ఇరాన్ మధ్య 'చాలా మంచి, ఉపయోగకరమైన చర్చలు జరిగాయని', అందుకే దాడులను ఐదురోజులు వాయిదా వేస్తున్నానని ట్రంప్ ప్రకటించారు. ఒక మహాసామ్రాజ్యం క్షిపణులను ప్రయోగించింది. ఒక పురాతన నాగరికత ఆ దాష్టీకాన్ని తట్టుకొని నిలబడింది. ఇది ఏడువేల ఏళ్ల చరిత్ర వర్సెస్ రెండువందల ఏళ్ల అధికారం!

ఇరాన్ పీఠభూమిలో 7,000 ఏళ్ల నుంచే మానవ ఆవాసం ఉంది. క్రీస్తుపూర్వం 3200 నాటికే అక్కడ ఒక గొప్ప నాగరికత విలసిల్లింది. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలో 'సైరస్ ది గ్రేట్' పాలనలో పర్షియన్ సామ్రాజ్యం ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా ఎదిగింది. గ్రీస్, ఈజిప్ట్, టర్కీ, ఇరాక్ నుంచి మన పక్కనే ఉన్న పాకిస్థాన్ వరకు అది విస్తరించింది. క్రీస్తుపూర్వం 539లో, యుద్ధం లేకుండానే బాబిలోన్‌ను సైరస్ జయించారు. అక్కడి ప్రజలే కోట తలుపులు తెరిచి ఆయనకు స్వాగతం పలికారు. ఆ సమయంలో సైరస్ తన ఆజ్ఞను ఒక స్తూపంపై రాయించారు. ప్రస్తుతం బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న ఆ స్తూపాన్ని, 1971లో ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోనే మొదటి మానవ హక్కుల ప్రకటనగా గుర్తించింది. ఆ సైరస్ స్తూపం ప్రకారం.. ఆయన బానిసలందరికీ విముక్తిని, మతస్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించారు. హీబ్రూ బైబిల్‌లో యూదుడు కాని వ్యక్తిని 'మెస్సయ్య' (దేవునిచే ఎన్నుకోబడినవాడు) అని పిలిచారంటే అది కేవలం సైరస్‌ను మాత్రమే.

సైరస్ చక్రవర్తి మానవ హక్కుల పత్రాన్ని ప్రకటించిన 2,315 ఏళ్ల తర్వాత (1776లో) పుట్టిన అమెరికా.. ఇప్పుడు అదే నాగరికతను గగనతలం నుంచి నామరూపాలు లేకుండా చేయాలని చూస్తోంది. సైరస్ పత్రం వెలువడిన 2,487 ఏళ్ల తర్వాత (1948లో) ఏర్పడిన ఇజ్రాయెల్.. తన భద్రత పేరుతో ఆ నాగరికతను లొంగ దీసుకోవాలని ప్రయత్నిస్తోంది. పాతికరోజుల పాటు సాగిన ఈ వైమానిక దాడులు ఇరాన్ సుదీర్ఘచరిత్రలో ఒక చేదు అధ్యాయం మాత్రమే. కానీ, అమెరికాకు మాత్రం ఇలాంటి యుద్ధం ఊహకందని విషయం.

క్రీస్తుపూర్వం 330లో అలెగ్జాండర్ 'పెర్సెపోలిస్' నగరాన్ని తగులబెట్టాడు. 13వ శతాబ్దంలో మంగోలులు ఇరాన్ నగరాలపై విరుచుకుపడి, కొన్ని ప్రాంతాల్లో ముప్పావు వంతు జనాభాను ఊచకోత కోశారు. ఇక 1953లో బ్రిటన్ కుట్ర పన్ని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని మొహమ్మద్ మొసాద్దెగ్‌ను గద్దె దించింది. 1980లో అమెరికా అందించిన ఆయుధాలతో ఇరాక్.. ఇరాన్‌పై ఎనిమిదేళ్ల పాటు సాగించిన యుద్ధంలో లక్షలాది మంది ఇరానీయులు బలయ్యారు. అయినా సరే, ఇరాన్ ఇంకా ఉంది. పర్షియా ఎప్పుడూ ఇక్కడే ఉంది.

ఇప్పుడు బాంబుల దాడికి గురవుతున్నది అవిసెన్నా (ఇబ్న్ సీనా) వంటి మహనీయుల నాగరికత. ఆయన రాసిన 'కానన్ ఆఫ్ మెడిసిన్' గ్రంథం ఆరు శతాబ్దాల పాటు యూరప్ విశ్వవిద్యాలయాల్లో ప్రధాన వైద్య పాఠ్యపుస్తకంగా ఉండేది. ఇది అల్--బిరూని నాగరికత. ఆయన వెయ్యేళ్ల క్రితమే భూమి చుట్టుకొలతను కేవలం ఒక శాతం తేడాతో కచ్చితంగా లెక్కించారు. యూరప్‌లో పుస్తకాలు తగులబెడుతున్న కాలంలోనే, బీజగణితంలో క్యూబిక్ ఈక్వేషన్స్‌కు పరిష్కారాలు చూపిన ఖయ్యామ్ నాగరికత ఇది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఇష్టపడే హాఫీజ్, రూమీల కవిత్వం పుట్టిన గడ్డ ఇది. టెహ్రాన్‌పై బాంబులు పడుతున్నాయంటే, ఆ గొప్ప వారసత్వాన్ని మోస్తున్న నగరంపై పడుతున్నాయని అర్థం. అటువంటి లోతైన వారసత్వం వైమానిక దాడులతో అంతమైపోదు. ఇలాంటి దాడులు ఆ పాత పౌరుషాన్ని మరింతగా తట్టి లేపుతాయి.

ఫిబ్రవరి 28, 2026న మొదటి 'టోమాహాక్' క్షిపణి ప్రయోగించడానికి ముందే, ఇరాన్ దాదాపు అర్ధ శతాబ్దకాలంగా మనుగడకోసం పోరాడుతూనే ఉంది. అమెరికా మొదటిసారిగా 1979 నవంబర్‌లో ఇరాన్‌పై ఆంక్షలు విధించింది. అమెరికా అధ్యక్షులు మారారు తప్ప ఇరాన్‌పై ఆంక్షలు ఎప్పుడూ తొలగలేదు, పైగా పెరుగుతూనే వచ్చాయి. అవి ఇరాన్‌ను మరింతగా రాటుదేల్చాయి. ఇరాన్ విడిభాగాలను దిగుమతి చేసుకోలేకపోయింది కాబట్టి, వాటిని సొంతంగా తయారు చేయడం నేర్చుకుంది. పాశ్చాత్య సాంకేతికత దొరకలేదు కాబట్టి, దాన్ని 'రివర్స్--ఇంజనీరింగ్' చేసింది. అత్యాధునిక ఆయుధాలను కొనలేకపోయింది కాబట్టి, తక్కువ ఖర్చుతో, భారీ స్థాయిలో వినూత్న ఆయుధాలను అభివృద్ధి చేసింది. అమెరికా విధించిన కఠినమైన ఆంక్షల నుంచే 'షాహెద్--136' సూసైడ్ డ్రోన్ పుట్టింది. ఒంటరిని చేసిన పరిస్థితుల్లో, అవసరం నేర్పిన తెలివితేటలకు ఈ డ్రోన్ ఒక నిదర్శనం.ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీసి, సైనికపరంగా బలహీనపరచాలని అమెరికా యాభై ఏళ్ల పాటు ప్రయత్నించింది. కానీ, ఫలితం మరోలా వచ్చింది. అమెరికా వద్ద ఉన్న 'ఇంటర్సెప్టర్' (క్షిపణి నిరోధక) నిల్వలను ఖాళీ చేసే స్థాయి ఆయుధాన్ని ఇరాన్ తయారు చేసుకుంది. ఆ నిల్వలను తిరిగి నింపే వేగం భూమి మీద ఏ ఫ్యాక్టరీకి కూడా లేదు. అమెరికాకు చెందిన పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణి ఖరీదు సుమారు 4 మిలియన్ డాలర్లు. ఇరాన్‌కు షాహెద్--136 డ్రోన్ తయారీ ఖరీదు 30 వేల డాలర్లు మాత్రమే. లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఏడాదికి సుమారు 600 పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్లను మాత్రమే తయారు చేయగలదు. కానీ

# వైకాపా మళ్లీ రాదు..

### వచ్చినా ఏమీ చేయలేదు: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా శాసనసభలో పవన్ మాట్లాడారు.

"రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్రా వేరు అనే భావన నాకు లేదు.. తెలుగునేల అనే భావన ఉండేది. ఏపీపై ఉన్న గౌరవం వల్లే.. 2014లో చంద్రబాబుకు మద్దతిచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు.

వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలి. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు..దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడు" అని పవన్ అన్నారు.

## ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ..ఇదే మా విధానం: లోకేశ్

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక.. అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు.

" హార్టీకల్చర్ ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారు. ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారు. ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. ఎన్నికల్లో 151 సీట్లు గెలిచాక.. రాజధానిపై ప్లేటు ఫిరాయించారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారు. ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా..? ఆయన ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారు. అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ చెప్పాలి.

అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలూ పోరాడారు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకొని తిరిగేవారు. తప్పు చేశానని జగన్‌కు తెలుసు కాబట్టే.. పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం... ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరిపై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైకాపా హయాంలో చంద్రబాబుపై దాడి చేసేందుకూ యత్నించారు.

భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వ్యవస్థలే శాశ్వతం. చంద్రబాబు తర్వాత వచ్చిన సీఎంలందరూ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు. 2019లో వచ్చిన జగన్ మాత్రం ఏపీని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు భయపడుతున్నాయి. మళ్లీ జగన్ వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. ఏపీకి ప్రస్తుతం 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి. జగన్ రాకపోయి ఉంటే 50శాతం వచ్చేవి. ఏపీకి ఇన్ని పెట్టుబడులు వస్తాయని జగన్ కూడా ఊహించలేదు. అందరూ గర్వపడేలా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌ను తీసుకొస్తున్నాం." అని లోకేశ్ అన్నారు.

# ఈ సమాజానికి వైకాపా హానికరం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని చెప్పారు."అమరావతి రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారు. ఈ సమాజానికి వైకాపా హానికరమని ప్రజలంతా గుర్తుపెట్టుకోవాలి. రాజధానికి శాశ్వతంగా రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పుకోలేని స్థితికి జగన్ తెచ్చారు. ఈ సభలో జరిగిన చర్చ మొత్తాన్ని జగన్ చూడాలని కోరుతున్నా. అప్పుడైనా జగన్ మారుతారేమో చూడాలి" అని పయ్యావుల అన్నారు

## అమరావతి రాజధానిపై

# చట్టబద్ధ బిల్లు

మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. ఈ శాసనసభ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను అధిగమించే యజ్ఞం ఈ సమావేశంతో మొదలవుతోందని స్పీకర్ అన్నారు. 2014లో నడిసంద్రంలో చుక్కాని లేని నావలా ఆంధ్రప్రదేశ్ ఉందని.. అలాంటి సమయంలో దార్శనికుడు చంద్రబాబుకు రాష్ట్రాన్ని ప్రజలు అప్పగించారని తెలిపారు. చంద్రబాబు ప్రగతి బాటలో నడిపించాలని ప్రణాళికలు రూపొందించారన్నారు. అందరి సంప్రదింపులతో అమరావతిని రాజధానిగా ఖరారు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలోని రైతులు తమ ప్రాణప్రదమైన భూములను రాజధాని కోసం విరాళంగా ఇచ్చారని తెలిపారు. అన్నదాతల అండతోనే రాజధానికి భూమి లభించిందని... అమరావతి రాజధాని పనులు వేగంగా ముందుకు సాగాయని స్పీకర్ తెలిపారు. 2019లో అమరావతికి అడ్డంకులు ఎదురయ్యాయన్నారు స్పీకర్. మూడు రాజధానుల పేరిట తప్పుడు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత నిర్ణయాలు కొనసాగించాలనే సూత్రానికి విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. చేతికి కొబ్బరికాయ చిక్కినట్లు ప్రవర్తించి, అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కు వెళ్లిందని వ్యాఖ్యానించారు. పాలకులు కూడా విధ్వంసానికి పాల్పడవచ్చని ఈ సంఘటనలు నిరూపించాయని స్పీకర్ వెల్లడించారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అమరావతిని శాశ్వత రాజధానిగా చేస్తున్నారని స్పీకర్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ధృడ సంకల్పం ఫలితంగా దీనికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించిందన్నారు. ఈ మేరకు అమరావతి రాజధానిగా తీర్మానం చేసేందుకు అవకాశం వచ్చిందని తెలిపారు. తెలుగు ప్రజలు గర్వించదగ్గ రోజు ఇది అని చెప్పుకొచ్చారు. ఈ చరిత్రాత్మక సమావేశానికి 11 మంది వస్తారని అనుకున్నామని... చేసిన తప్పును ఒప్పుకునే ధైర్యం వారికి లేదని తెలిసిపోయిందన్నారు. అమరావతి తీర్మానంపై జరిగే చర్చ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. 'ఇలాంటి చరిత్రాత్మక సందర్భంలో మాట్లాడే అవకాశం మీ అదృష్టం. అందరూ అర్థవంతంగా చర్చలో పాల్గొని మాట్లాడాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు.

# ప్రధాని పదవి పోతుందన్నారు..

మొదటిపేజీ తరువాయి

అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచింది" అని మోదీ పేర్కొన్నారు.

**బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై అమిత్ షా 'ఛార్జ్‌షీట్'**

అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా (చీశీఱ్ఖ) వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-దిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ ఫ్లైవేను నోయిడా నుంచి కాకుండా దిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం.

ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ (శీస్త్రఱ ╕ాఎఙఋఅఞ్ణ) మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు.

# డీఎంకే-కాంగ్రెస్ సీట్లు ఫిక్స్.

### స్టాలిన్ పోటీ ఎక్కడినుంచంటే..?

మొదటిపేజీ తరువాయి

తమిళనాడులో అధికార డీఎంకే (ణవీఖ), కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. మొత్తం 234 స్థానాల్లో మిత్ర పక్షాలకు 70 సీట్లు ఇచ్చి..మిగతా 164 స్థానాల్లో డీఎంకే బరిలోకి దిగుతోంది. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం)కు 28 సీట్లు కేటాయించింది. వాటిలో పొన్నేరి, ఈరోడ్ ఈస్ట్, విలవన్‌కోడ్, శివకాశి, కారైకుడి మొదలైన స్థానాలు ఉన్నాయి. డీఎండీకేకు 10 సీట్లు, రెండు వామపక్ష పార్టీలకు చెరో 5 స్థానాలు, వీసీకేకు 8, ఎండీఎంకే 4, ఎంఎంకే 2, ఐయూఎంఎల్ 2, ఎంజేకే ఎస్‌డీపీఐకు చెరొక సీటు కేటాయించింది.

ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేయనున్న డీఎంకే అభ్యర్థుల తొలి జాబితాను స్టాలిన్ (జవీ క్ష్ఖశ్రీఱఅ) విడుదల చేశారు. కొలతూర్ నుంచి స్టాలిన్, చెపాక్-ట్రిప్లికేన్ నుంచి డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ పోటీ చేయనున్నారు. కొయంబత్తూర్ సౌత్ నుంచి మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ బరిలోకి దిగారు. బోడినాయగనూర్ నుంచి పన్నీర్‌సెల్వం పోటీలో ఉన్నారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుంది. కౌంటింగ్ మే 4న ఉంటుంది.

# బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై అమిత్ షా 'ఛార్జ్‌షీట్'

మొదటిపేజీ తరువాయి

గత 15 ఏళ్లుగా బెంగాల్‌లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని..శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. టీఎంసీ ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల సిలిగుడి కారిడార్ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆరోపించారు. గతంలో అస్సాంలోనూ చొరబాటుదారులు ప్రవేశించేవారని.. భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్కడ చొరబాట్లు ఆగిపోయాయని అమిత్ షా అన్నారు. ప్రస్తుతం కేవలం బెంగాల్ నుంచే భారత్‌లోకి చొరబాటుదారులు ప్రవేశిస్తున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు ఇది ఆందోళనకరంగా మారిందన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించట్లేదని ఆరోపించారు.

రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోకపోవడం వల్ల వారు నకిలీ పత్రాలతో బెంగాల్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకి వస్తున్నారన్నారు. వారిని అడ్డుకోవడానికి బదులుగా చొరబాటుదారుల ఓట్లు పోతాయనే భయంతో మమత 'సర్' ప్రక్రియపై, ఎన్నికల కమిషన్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బెంగాల్‌లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చొరబాట్లను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటామని..సరిహద్దు కంచె వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## అమరావతి చట్టబద్ధతపై తీర్మానం..

మొదటిపేజీ తరువాయి

వైకాపా చేసిన మూడు రాజధానుల కుట్రను జనసేన తరఫున వ్యతిరేకించాం. రైతులకు కౌలు ఇవ్వకుండా గత వైకాపా ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. పవన్ కల్యాణ్ రాజధానికి వస్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారు. రైతులను పరామర్శించకుండా ఆపి ఇబ్బంది పెట్టారు. అమరావతి.. రాష్ట్ర ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయం" – మంత్రి నాదెండ్ల మనోహర్

"రాజధాని విషయంలో మనం మొదటి నుంచి ఇబ్బందులు పడుతున్నాం. చంద్రబాబు, పవన్ నాయకత్వంలో కేంద్ర సహకారంతో ఏపీ అభివృద్ధి జరుగుతోంది. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం గౌరవించలేని ప్రతిపక్షం ఇక్కడ ఉంది. అమరావతిని రాజధానిగా అంగీకరించి.. ఆ తర్వాత మాట మార్చిన చరిత్ర గత పాలకులది. చరిత్రలో ఎక్కడా రైతులు ఇంత భారీ స్థాయిలో భూములు ఇచ్చింది లేదు" – కొణతాల రామకృష్ణ

"చాలా మంది వ్యతిరేకించినా రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో శివరామకృష్ణ కమిటీ సూచనలు చేసింది. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని గట్టిగా నమ్ముతున్నా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అమరావతి కేంద్రంగా మారుతుందని విశ్వసిస్తున్నా"– సుజనా చౌదరి

## లోక్ భవన్, సచివాలయంలో ఎర్త్ అవర్




హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ, భూతాపం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏటా నిర్వహించే ఎర్త్ అవర్ కార్యక్రమంలో లోక్ భవన్ భాగస్వామ్యం అయ్యింది. ప్రధాన భవనం, సిబ్బంది నివాస సముదాయం, అధికారుల క్వార్టర్స్, పరిపాలనా భవనాల్లో శనివారం రాత్రి 8:30 గంటల నుంచి 9:30 వరకు గంటపాటు విద్యుత్ దీపాలను నిలిపివేశారు. ఈ ఏడాది ఎర్త్ అవర్ థీమ్... 'గివ్ ఎన్ అవర్ ఫర్ ఎర్త్' కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. లోక్ భవన్‌తో పాటు సచివాలయం కూడా ఈ కార్యక్రమంలో భాగమై మద్దతుగా నిలిచింది.

# రాజీ మార్గమే రాజమార్గం.. కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సువర్ణావకాశం ...

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 12 బెంచీలు ఏర్పాటు .
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్
- లీగల్ న్యూస్ కొత్తగూడెం..

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం పేర్కొన్నారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ?రాజీ మార్గమే రాజమార్గము అని రాజీమార్గంలో కేసులను



రాజీ పడిన కేసులో కచ్చిదారులకు అవార్డును అందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలు స్నేహపూర్వక వాతావరణం లో తమ కేసులను పరిష్కరించుకొనుటకు సువర్ణ అవకాశమని తెలిపారు.సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మైంటెనెన్సు కేసులు, బ్యాంక్ రికవరీ మరియు మోటార్ వాహన ప్రమాద బీమా కేసులను ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో రాజీ పడాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారమైతే కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని, దీనివల్ల సమయం మరియు డబ్బు రెండూ ఆదా అవుతాయని వివరించారు.ఇక్కడ కేసు పరిష్కారం కావడం వల్ల ఇరు పక్షాల మధ్య



శత్రుత్వం పోయి సఖ్యత పెరుగుతుందని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కక్షిదారులకు పులిహోర మరియు మంచినీళ్లు సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరితా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, మెజిస్ట్రేట్స్ సుచరిత,బత్తుల రవికుమార్, వినయ్ కుమార్, సాయి శ్రీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు కోర్ట్ సిబ్బంది,బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతింటి కల సాకారం

- ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్లు ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని. ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు అన్నారు. నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయన్ పల్లి తండాలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. లబ్ధిదారులు జాటావత్ జ్యోతి శంకర్, హౌసింగ్ డిఇ శైలజ, ఏఈ శాలినిలతో కలిసి కేశవులు ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని చెప్పారు. ఇచ్చిన హామీ కి కట్టుబడి ఇందిరమ్మ



ఇండ్లు మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని, లబ్ధిదారులు నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టి బిల్లులు పొందాలని కేశవులు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో. పేదల సొంతింటి కల సహకారం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో తండావాసులు రాగ్య, శ్రీను, గోపాల్, రమేష్, శంకర్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాములవారి పట్టాభిషేకం అత్యంత వైభవోపేతంగా జరిగింది. బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 29**

కూకట్పల్లి రామాలయంలోనూ మరియు దీప్తి శ్రీ నగర్ లోని ఆలయంలో శనివారం రోజున శ్రీ రాములవారి పట్టాభిషేకాన్ని భక్తజన సందోహం మధ్య వేద పండితులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పట్టాభిషేక కార్యక్రమాన్ని తిలకించారు. స్వామివారి అనుగ్రహాన్ని పొందారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టిదినేష్ కుమార్ ,రంగమోహన్ ,వాసు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 28**

ఏప్రిల్ 7న ముంబైలో జరుగు ఎంఆర్పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి

యెలగందుల బిక్షపతి మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఏప్రిల్ 7న ముంబైలో జరుగు ఎంఆర్పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి ఎంఆర్పిఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ పిలుపునిచ్చారు ఈరోజు ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మార్పీఎస్ యెలగందుల బిక్షపతి మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఏప్రిల్ 7న ముంబైలో జాతీయ



కమిటీ ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని.ఆ జాతీయ కమిటీ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఇంకా వర్గీకరణ అమలు కానీ రాష్ట్రాలలో వర్గీకరణ అమలుకై ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని ఉధృతం చేయడం కోసం మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో దళితులపై జరుగుతున్న దాడుల విషయం మరియు ప్రజా సమస్యల పైన మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో మిగిలి ఉన్న ప్రజా సమస్యల పైన చర్చించడం జరిగి భవిష్యత్ కార్యాచరణ మందకృష్ణ మాదిగ గారు జాతీయ కమిటీ సమావేశంలో ప్రకటిస్తారని తెలియజేశారు. ఈ యొక్క జాతీయ కమిటీ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న అన్ని మండలాల నుండి ఎంఆర్పిఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఏప్రిల్ 7న జరుగు జాతీయ కమిటీ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు అందరికీ విజ్ఞప్తి అందరూ తప్పకుండా డ్రెస్ కోడ్ తో రాగలరుఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ,రాష్ట్ర నాయకులు గుండేటి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ దొబ్బల ఆనంద్ కుమార్ మాదిగ చందుర్తి మండల అధ్యక్షులు తర్రె శంకరయ్య మాదిగ,అంతర్పుల తిరుపతి మాదిగ,తదితరులు పాల్గొన్నారు

# దీపదాస్‌మున్షితో మువ్వ విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య భేటీ...

- ఎన్నికల సన్నాహకాల్లో కీలక సూచనలు

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

కేరళ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేరళ లక్షదీప్ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్‌మున్షి ని టీజీఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబు, ఖమ్మం జిల్లా డీసీసీబీ మాజీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సమావేశంలో కేరళతో పాటు లక్షద్వీప్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఎన్నికల వ్యూహాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, స్థానిక సమస్యలపై సమగ్రంగా సమీక్షించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.కేరళలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వ్యూహ రచనలక్షద్వీప్‌లో రాజకీయ పరిస్థితులపై చర్చస్థానిక నాయకత్వంతో సమన్వయం పెంపుపార్టీ కార్యకర్తలకు మార్గదర్శక సూచనలు చేయడం జరిగిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



# రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఈ జి ఎస్ నిధుల ద్వారా సిసి రోడ్డుకు భూమి పూజ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 28**





రాజన్న సిరిసిల్ల

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో మిట్టపల్లిశ్రీనివాస్ ఇంటి నుండి కొండ రమేష్ ఇంటి వరకు 11వ వార్డు ఈజిఎస్ ద్వారా మంత్రి సీతక్క గారి చోరువా తో ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ గారు వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ గారు ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్రవాక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అస్మతుల్లా హుసేని గారికి ధన్యవాదాలు

ఈజీఎస్ నిధులతో బొప్పాపూర్ గ్రామంలో 25 లక్షలు మంజూరు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారు అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అలాగే పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయ్యాలి అనే ఉద్దేశం తో ఆరు గ్యారెంటీతోపాటు అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ముందుకు సాగుతుందని అన్నారు ఇట్టి నిధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ మెంబర్ చల్ల పద్మా రెడ్డి స్థానిక వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు నీరటి దేవవ్వ భాను ఇల్లెందుల రాజిరెడ్డి ఏలూరి శ్రీనివాస్ కొండాపురం శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

# ఎల్కతుర్తిలో ఆహార భద్రతపై ఆందోళన

- హోటల్స్, బేకరీలపై చర్యలు కోరుతున్న ప్రజలు

**ఎల్కతుర్తి, మార్చి 28 (జనసముద్రం)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో పలు హోటళ్లు, బేకరీలు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన నాణ్యత గల పదార్థాలు ఉపయోగించకుండా ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా బేకరీలలో తయారయ్యే పదార్థాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని పలువురు వినియోగదారులు చెబుతున్నారు.

మండల కేంద్రంలో కొన్ని హోటళ్లలో పరిశుభ్రత లేకపోవడం, పాత పదార్థాలను మళ్లీ వినియోగించడం వంటి సమస్యలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. తరచూ తనిఖీలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటళ్లు, బేకరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఎల్కతుర్తి మండలంలోని అన్ని ఆహార కేంద్రాలపై సమగ్ర తనిఖీలు చేపట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరు తున్నారు.ఆహార భద్రతపై అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే, దీనిపై మరింత పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాల్సి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# నిమ్స్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిమ్స్ ఆసుపత్రిలో శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దివంగత ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ సతీమణి విమల, ప్రజా కవి జయరాజు గార్లను పరామర్శించారు. అనంతరం , నిమ్స్ లోని ఓపి బ్లాక్ లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి బ్లాక్ లో అవుట్ పేషంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను, ఫార్మసీ, శాంపిల్ కలెక్షన్ ల్యాబ్ లను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, ంబజూఖతీఉవఅనవత్ డాక్టర్ సత్యనారాయణ గార్లతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆప్యాయత తో పలకరించారు. ఆస్పత్రిలో అందిస్తున్న సదుపాయాలపై పేషంట్ల ను అడిగి తెలుసుకున్నారు.

# సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో వైభవంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం



**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 29**

కూకట్పల్లి పరిధిలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ శ్రీ సీత రామాంజనేయ దేవస్థానంలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం శనివారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో, నయనానందకరంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విశేష పూజా కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, లోకకళ్యాణం కోసం అవతరించిన శ్రీరామచంద్రుని ఆశీస్సులు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది

# మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 28, 2026:**






మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, చైర్ పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. చంద్రయ్య, మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలు సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి, 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ లను కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో ప్రతిపాదిత మున్సిపల్ బడ్జెట్‌ను ఖరారు చేశారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 25 కోట్ల 80 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 3 కోట్ల 42 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం ( గ్రాంట్లు కాకుండా), 21 కోట్ల 42 లక్షల రూపాయల గ్రాంట్లు, 90 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 5 లక్షల 95 వేల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని డంప్ యార్డ్‌లో చేపడుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. పాత చెత్తను శాస్త్రీయ పద్ధతులలో వేరు చేసి, పర్యావరణానికి హాని లేకుండా నిర్వహిస్తున్న విధానం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయో మైనింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల యువత నుండి దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు,

**•మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 28, 2026:**




2025-26 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కలముల కార్యకరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆమోదిత మొదటి విడత పథకాల కోసం అర్హత గల ఎస్.సి. యువత దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. ద్విచక్ర వాహన లక్ష్యం 185 యూనిట్లకు గాను 608 దరఖాస్తులు, ఈ.వి. త్రిచక్ర వాహనం (సరకు/ప్రయాణికుల రవాణా) లక్ష్యం 91 యూనిట్లకు గాను 838 దరఖాస్తులు, వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం లక్ష్యం 19 యూనిట్లకు గాను 73 దరఖాస్తులు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల షెడ్యూల్డ్ కులములకు చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# స్వామి స్థిత ప్ర జ్ఞానంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో నిర్వ హించిన శ్రీ సీతారాము లకళ్యాణం పట్టాభిషేకం

**•భద్రాచలం శుభం ఫంక్షన్ హాలు నందు నిజమైన గోత్ర ప్రవరలతో శనివారం నిర్వహించిన సీతారాముల కళ్యాణం.**

**జన సముద్రం న్యూస్ మార్చి 28 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





దివ్య క్షేత్రం భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన సీతారాముల కళ్యాణం లో అసత్యగోత్ర ప్రవరలు మృతా సౌచ0 ఉన్న అర్చకస్వామి ప్రధాన పాత్ర నిర్వహించడం వల్ల భక్తులు తీవ్ర మనోవేదనచెందారు. సీతారాముల కళ్యాణం ప్రత్యక్షంగా కళ్యాణ మడప సమీపంలో ఉండి తిలకించిన స్థిత ప్రజ్ఞా నంద స్వామి వారు అసంతృప్తి చెందడంతో, జగదానందకారకుడైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో అపసృతులు జరగడం మంచి సాంప్రదాయం కాదని స్వామీజీ తెలిపారు. ఆదర్శ దంపతులైన శ్రీ సీతారాముల కళ్యాణం లో అపసృతులు లేకుండా అంగరంగ వైభవంతో పాటు జగదానందకారకంగా జరిపించాలని స్వామీజీ పేర్కొన్నారు.

గత దశాబ్ద కాలం పైగా కేవలం కొద్దిమంది ప్రాబల్యం కోసం అంతా మా ఇష్టం అనే విధంగా నిర్వహిస్తూ దైవాపచారం చేస్తున్నారని, కావాలని చేస్తున్న అపచారం తొలగి సర్వేజనా సుఖినోభవంతు గా ప్రజలు సుఖంగా జీవించాలనే ఉద్దేశంతో భద్రాచలం శుభం ఫంక్షన్ హాల్ లో నిజమైన గోత్ర ప్రవరలతో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా స్వామి వారి అనుగ్రహం పొందే విధంగా నిర్వహించడం జరిగిందని కళ్యాణం తో పాటు పుష్యమి నక్షత్రం అయినందున స్వామివారికి మకుట ధారణ కూడా నిర్వహించడం జరిగిందని, స్వామీజీ తెలియజేస్తూ రామానుగ్రహంతో మన దేశం, ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని స్వామీజీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వేడుకొన్నారు.

ఈ కార్యక్రమంలో బూసి రెడ్డి శంకర్ రెడ్డి దంపతులు ఫంక్షన్ హాల్ నిర్వాహకులు శేషు దంపతులు, ఇతర భక్తులు ఈ కళ్యాణ క్రతువు లో పాల్గొన్నారు.

ఈ మహత్కార్యంలో, బూసి రెడ్డి. శంకర్ రెడ్డి రామావఝుల. రవికుమార్, రాయప్రోలు. రాధాకృష్ణ శాస్త్రి, సత్య ప్రసాద్ శర్మ, వీరభద్ర శాస్త్రి, రామాచార్యులు, విగ్రహ దాత హనుమంతరావు, మొదలగు వారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. అనంతరం స్వామివారికి నివేదించిన చక్కెర పొంగలి, బెల్లం పానకం, పులిహోర భక్తులకు పంపిణీ చేయడం జరిగింది, జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్, సర్వేజనా సుఖినోభవంతు అంటూ భక్తులు నినదించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మార్చి 28.**



మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం గంగారం మండలం పూనుగొండ్ల గ్రామానికి చెందిన పేనక నాగమ్మ భర్త పేనక రామయ్య గత నెల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. పేద కుటుంబానికి చెందిన వీరికి మంత్రివర్యులు దనసరి సీతక్క ఆదేశాలతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 24000 రూపాయల చెక్ ను బాధిత కుటుంబానికి ఈరోజు ఇంటి వద్ద గంగారం మండల మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు. గంగారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేనక పురుషోత్తం. మాజీ సర్పంచి చెరుకుల సార లక్ష్మి .కాంతారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 3 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత,కేసు నమోదు

**జనసముద్రం న్యూస్ మార్చి 28: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని వావిల్ కోల్ గ్రామంలో శనివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి,కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు. మూడు ట్రాక్టర్లకు గాను ఒక టాక్టర్ కు సంబంధించిన వ్యక్తి పారిపోయినట్లు తెలిపారు. ఎవరైనా ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**తెలుగుదేశం నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్ హుజూర్ నగర్ నియోజకవర్గం కార్యకర్తలకు పిలుపు**

**జన సముద్రం న్యూస్ మార్చి 29 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**





మార్చి 29 ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హుజూర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, పార్టీ జెండాలను ఆవిష్కరించడం మరియు కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ నియోజకవర్గ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజూర్ నగర్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీతో పాటు కోదాడ రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహంకు మరియు టౌన్ హాల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం కు నివాళులర్పించడం , భారీ కేకు కటింగ్ కార్యక్రమం తో పాటు అన్నదాన కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, సానుభూతిపరులు , నందమూరి నారా వంశ వీరాభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి , సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాములు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ , హుజూర్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు కష్టాల కనక రత్నం , తెలుగు యువత పట్టణ పార్టీ అధ్యక్షులు నందిగామ నగేష్ , టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ ( సార్), పై పోలింగ్ బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 28:**



జైపూర్ మండల పరిధిలోని పోలింగ్ బూత్ స్థాయి అధికారులకు, శనివారం రోజున జైపూర్ తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జైపూర్ తహశీల్దార్ వనజారెడ్డి గారి ఆధ్వర్యంలో SIR ( Special Intensive Revision - ప్రత్యేక సమగ్ర సవరణ ) కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ , పోలింగ్ బూత్ లెవెల్ అధికారులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా ఏప్రిల్ నెలలో సర్ నిర్వహించడం జరుగుతుందని, అందుకనుగుణంగా దీూా లు ముందస్తుగా మరణించిన ఓటర్ల జాబితా, వలస వెళ్లిన ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నాయబ్ తహశీల్దార్ సంతోష్, సర్ కార్యక్రమంలో దీూా లు నిర్వర్తించాల్సిన విధుల పట్ల శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎలక్షన్ సూపర్వైజర్లు అపర్ణ దేవి, తిరుపతి, స్వామి, మండలంలోని దీూా లు అందరూ పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఏప్రిల్ 1 నుంచి చికెన్ షాపులు మూసివేస్తామని హెచ్చరిక

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 28**




మల్కాజిగిరిలో చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చికెన్ వ్యాపారులు పౌల్ట్రీ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్న కార్పొరేట్ సంస్థలపై తీవ్ర విమర్శలు చేశారు.

కార్పొరేట్ సంస్థల విధానాల వల్ల తాము తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నామని, "నష్టాలు మాకు... లాభాలు మీకా?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోళ్ల ఫారం నుంచి రిటైల్ మార్కెట్ వరకు కార్పొరేట్ సంస్థల ప్రభావం పెరిగి, చిన్న వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీస్తోందని ఆరోపించారు. పౌల్ట్రీ రంగంలో గుత్తాధిపత్యం పెరగడం వల్ల చిన్న స్థాయి చికెన్ షాప్ నిర్వాహకులు ఆర్థికంగా కుంగిపోతున్నారని తెలిపారు. తమకు రావాల్సిన మార్జిన్‌ను తగ్గించి, రిటైల్ వ్యాపారులపై భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు. గత ఆరు నెలలుగా పరిస్థితి మరింత దిగజారిందని, కోళ్ల ధరలు అకస్మాత్తుగా పెరగడం, మళ్లీ తగ్గడం వల్ల తీవ్ర ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల చికెన్ షాపులు ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ దుకాణాలను మూసివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చికెన్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

- రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం
- ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం

**జనసముద్రం న్యూస్ మార్చి:28**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది మిథిలా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు అనంతరం గౌతమీ నది తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు భాజా భజంత్రీల నాదాలు సన్నాయి మేళాలు భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం



విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం నిర్వహించారు తరువాత పాదుకలు రాజదండం రాజముద్రిక స్వర్ణ కిరీటం ఖడ్గం రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఋగ్వేద యజుర్వేద సామవేద అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా అనంతరం హారతులు సమర్పించారుపట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఐటీడీఏ పీఓ రాహుల్ దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారుఅనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు గిరిజనుల ఆర్థికాభివృద్ధి వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు అడవి ఉత్పత్తులు సేంద్రీయ ఆహార పదార్థాలు గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారుగిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి వాటి ప్రత్యేకతలు తయారీ విధానం మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారుగవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించారు మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది

# సీసీ రోడ్డు ప్రారంభం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఈజిఎస్ నుండి మంజూరైన 10 లక్షల రూపాయల సీసీ రోడ్డును, గ్రామ సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్, ఉప సర్పంచ్ వెల్మ ఏవన్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు ప్రారంభించారు. ఇట్టి సిసి రోడ్డును ఎనిమిదో వార్డ్ ఎస్సీ కాలనీలో, అలాగే కురుమ వాడలో నిర్మిస్తున్నట్టు ఈ సందర్భంగా వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో వెల్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచులు వెల్మ తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగల శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ బాలకృష్ణారెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

# పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ సరఫరాలపై ప్రజల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది.

**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

మన తెలంగాణ రాష్ట్రంలో గత వారం రోజులుగా పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ సరఫరాలపై ప్రజల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ పంపుల్లో ఇంధనం లేదని చెప్పడం, కొంతసేపు పంపులను మూసివేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితులు ప్రజల్లో భయాందోళనలను కలిగించాయ ని అన్నారు అయితే, వాస్తవానికి ఈ పరిస్థితులు మన రాష్ట్రానికి లేదా మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన యుద్ధ వాతావరణం, అంతర్జాతీయ ఉద్రిక్తతలు వంటి కారణాల వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. అందువల్ల ప్రపంచ పరిస్థితుల ప్రభావం మన దేశంపైన కూడా పడుతుంద ని తెలిపారు ఇలాంటి పరిస్థితుల్లో కూడా భారత ప్రభుత్వం సమర్థవంతంగా చర్యలు తీసుకుంటోంది. దేశంలో అంతర్గతంగా జరుగుతున్న ప్రాసెసింగ్ (తీవటఅఅఅఅస్త్ర) సామర్థ్యాన్ని పెంచుతూ, అవసరమైన ఇంధనాన్ని దేశంలోనే అందించే దిశగా కృషి జరుగుతోంది. అంతేకాకుండా విదేశాల నుండి రావాల్సిన పెట్రోలియం ఉత్పత్తులను కూడా విజయవంతంగా దిగుమతి చేసుకునే విధంగా ముందుకు సాగుతోంద నీ ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు ఎదురవుతున్న ఈ సమయంలో, భారత ప్రభుత్వం ప్రతి రోజు అనేక దేశాల నాయకులతో చర్చలు జరుపుతోంది. దేశానికి అవసరమైన ఇంధనం కొరత లేకుండా ఉండేందుకు, ఇతర దేశాలు నిర్ణయించిన ధరలను చెల్లించి అయినా సరే, పెట్రోల్ మరియు డీజిల్ వంటి ఉత్పత్తులను దేశానికి తీసుకురావడంలో కట్టుబడి ఉంది. ఎందుకంటే దేశ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.అని చెప్పారు ఇక మన దేశంలో వాహనాల సంఖ్య




రోజురోజుకీ పెరుగుతోంది. ప్రజల అవసరాలు కూడా పెరుగుతున్నాయి. గతంలో కట్టెలు, కిరోసిన్ వంటి ఇంధనాలను ఉపయోగించిన ప్రజలు, ఇప్పుడు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎల్పీజీ గ్యాస్‌ను ఉపయోగిస్తున్నారు. “ఉజ్వల పథకం” ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, చిన్న రైతులు కూడా గ్యాస్ సిలిండర్లను పొందగలిగారు. సబ్సిడీ ద్వారా వారికి మరింత సౌలభ్యం కల్పించబడింద ని ఈ పరిస్థితుల్లో మనం ఇంధన వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తూ, దేశవ్యాప్తంగా రైల్వేలను విద్యుదీకరణ చేస్తూ, పెట్రోల్ వినియోగాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తోంద ని సోషల్ మీడియా విషయానికి వస్తే, ఇది సమాచారం పంచుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో తప్పుడు ప్రచారం ప్రజల్లో భయాందోళనలను పెంచుతోంది. పెట్రోల్ కొరత ఉందనే వదంతులు అనవసరమైన రద్దీకి దారి తీసాయ ని అన్నారు అయితే, ఆయిల్ కంపెనీల అధికారులు ఇప్పటికే స్పష్టం చేసినట్లుగా, తెలంగాణలో పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్ కొరత ఏమీ లేదు. దేశవ్యాప్తంగా సరఫరాలు సక్రమంగా కొనసాగుతున్నాయి. కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేద ని అందువల్ల మనం అందరం శాంతంగా ఉండి, వదంతులను నమ్మకుండా, బాధ్యతతో వ్యవహరించాలి. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఐక్యంగా ఎదుర్కొంటేనే మనం విజయాన్ని సాధించగలం.అన్నారు

# ప్రలోభాలతో పేదలను దోచుకుంటున్న ఫైనాన్స్ కంపెనీలు

- కఠిన చర్యలు తీసుకోవాలి -- ఏఐవైఎఫ్ నాయకులు జనగాం రాజ్ కుమార్

**ఎల్కతుర్తి మార్చి 28(జనసముద్రం)**

హుస్నాబాద్ నియోజకవర్గంలో పేద ప్రజలను ఆకర్షణీయమైన ఆఫర్లతో ప్రలోభపెట్టి, అధిక వడ్డీలతో అప్పుల బారిన పడేస్తున్న ఫైనాన్స్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, “అరచేతిలో స్వర్గం” చూపిస్తూ పేద కుటుంబాలను అప్పుల పాలుచేసి, తరువాత నెల నెలా భారీ వడ్డీలు వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 5 స్టార్, బజాజ్ తదితర



ఫైనాన్స్ సంస్థల ద్వారా లోన్స్ తీసుకున్న ప్రజలు తిరిగి చెల్లించలేక కుటుంబ ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని తెలిపారు.కొన్ని సంస్థలు బ్యాంకులతో ఒప్పందాలు చేసుకున్నామని చెబుతూ క్రిమినల్ నోటీసులు పంపించి, వేధింపులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని




పేర్కొన్నారు.

పేదల ఆపదలను ఆసరాగా చేసుకుని మోసపూరిత విధానాలతో నడుస్తున్న ఇలాంటి ఫైనాన్స్ కంపెనీలు మరియు వాటి ఏజెంట్లపై పోలీసులు, ఉన్నతాధికారులు దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన నియంత్రణలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విప్లవాభివందనాలతో, జనగాం రాజ్ కుమార్ తెలిపారు.

# వినాయకనగర్‌లో అంబరాన్నంటిన శ్రీరామనవమి సంబరాలు

**శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం**

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ మార్చ్ 28**

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయకనగర్‌లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తుల జయజయధ్వానాల మధ్య ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా పండితులచే వేదమం త్రోచ్ఛారణల నడుమ సీతారాముల కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. భజనలు, శ్రీరామ నామస్మరణలతో వినాయక నగర్ ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక



వాతావరణంతో కళకళ లాడింది. ఈ దివ్య కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమ నిర్వహణలో శ్రీరామ యువసేన సభ్యులు క్రమశిక్షణతో సేవలు అందిస్తూ, స్థానిక ప్రజల ప్రశంసలు అందుకున్నారు. వినాయక నగర్ వీధుల్లో జానకీరాముల నామస్మరణలు మారుమ్రోగుతూ భక్తి పరవశాన్ని నింపాయి.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కళ్లెపు సంతోష్ గౌడ్, వల్లభ బిల్లు యాదవ్, గట్టు వినయ్ గౌడ్, కళ్లెపు సాయి ప్రసాద్ గౌడ్, చిన్నోజు అనిల్ చారి, సుంకోజు తరుణ్ తేజ్, రాహుల్, ఓరుగంటి మహేష్, తాత మల్లేష్, మెడబోయిన సాయికుమార్ ముదిరాజ్, కర్పి శివకుమార్, రతన్ రాథోడ్, కేతావత్ సాయి చరణ్, బండిరాల సాయిరాం, అలీ శ్రీనాథ్, సైబు చెన్నయ్య, దయాల నందు, గణేష్ గౌడ్, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటికల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న
- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందని గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న పేర్కొన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని గంగాధర గ్రామంలో ముద్రకోల రాజేశ్వరి హన్మండ్లు నూతనంగా నిర్మించుకున్న



ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై వారి ఇంటిలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా గూడు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఈ పథకం ఒక వరంలా అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి అని తెలిపారు. తమ సొంతింటి కల నిజం కావడమే కాకుండా, స్వయంగా సర్పంచ్ హాజరై బట్టలు పెట్టి గౌరవించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ పోలీస్

**అసెంబ్లీలో హోం శాఖ పై మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం**

రాష్ట్రంలో శాంతిభద్రతలు అత్యంత సక్రమంగా నిర్వహించబడుతున్నాయని, మతపరమైన పరిస్థితులు పూర్తిగా ప్రశాంతంగా ఉన్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభలో ప్రకటించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి హోం శాఖ బడ్జెట్ డిమాండ్లపై చర్చకు సమాధానమిస్తూ, తెలంగాణ పోలీసుల సమగ్ర పనితీరును ఆయన వివరించారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బోనాలు, గణేష్ నిమజ్జనం, రంజాన్, మొహర్రం వంటి భారీ పండుగలతో పాటు మేడారం జాతరను కూడా పటిష్ట బందోబస్తుతో విజయవంతంగా పూర్తి చేశామని, వరదల సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి వేలాది మందిని రక్షించిన పోలీసుల సేవలు అమోఘమని కొనియాడారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారని, ఇందులో దేవ్ జి, మల్లా రాజిరెడ్డి వంటి అగ్రనేతలు ఉన్నారని వెల్లడించారు. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు డిజిపి ఎదుట లొంగిపోవడం రాష్ట్రంలో మారుతున్న పరిస్థితులకు అద్దం పడుతోందన్నారు. లొంగిపోయిన వారిలో ఇతర రాష్ట్రాల వారు కూడా ఉన్నారన్నారు.

రాష్ట్ర రాజధాని విస్తరణకు అనుగుణంగా ‘ఫ్యూచర్ సిటీ కమిషనరేట్’ను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. సైబర్ నేర బాధితుల కోసం ‘సి-మిత్ర’ వర్చువల్ హెల్ప్ డెస్క్, మహిళల భద్రత కోసం ‘టీ-సేఫ్’ యాప్ వంటి వినూత్న సాంకేతికతను అందుబాటులోకి తెచ్చామన్నారు. మిస్ వరల్డ్ కార్యక్రమం, గ్లోబల్ సమ్మిట్, మెస్సి పాల్గొన్న ఫుట్‌బాల్ మ్యాచ్ వంటి అంతర్జాతీయ స్థాయి ఈవెంట్‌లకు పటిష్ట భద్రత కల్పించామని గుర్తుచేశారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ కోసం రూపొందించిన ‘వెరీ ఫాస్ట్ యాప్’కు జాతీయ గుర్తింపు లభించిందని శామీర్ పేట పోలీస్ స్టేషన్ దేశంలోనే 7వ ఉత్తమ స్టేషన్‌గా నిలిచిందని ప్రకటించారు. పోలీసు సిబ్బంది పిల్లల కోసం ‘యంగ్ ఇండియా పోలీస్ స్కూల్’ను ప్రారంభించామని, 30 వేల మంది సిబ్బందిని గ్రాడ్యుయేట్లుగా మార్చేందుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కోసం ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమాన్ని, పర్యాటకుల కోసం కొత్తగా ‘టూరిస్ట్ పోలీస్’ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా తెలంగాణ పోలీసుల పనితీరును ప్రశంసించిందని మంత్రి గుర్తు చేశారు. అగ్నిమాపక శాఖను ‘తెలంగాణ అగ్నిమాపక, విపత్తు ప్రతిస్పందన, అత్యవసర మరియు పౌర రక్షణ శాఖ’గా మారుస్తూ ఆధునీకరించామన్నారు. 147 ఫైర్ స్టేషన్ల ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడామని, భారీ భవనాల కోసం 104 మీటర్ల హైడ్రాలిక్ ప్లాట్‌ఫామ్‌లను సేకరిస్తున్నామని చెప్పారు. జైళ్ల శాఖలో ‘మిషన్ పరివర్తన’ ద్వారా ఖైదీల సంస్కరణకు పెద్దపీట వేస్తున్నామని, 22 మార్చి నాడు సిద్దిపేటలో నూతన జిల్లా జైలును ప్రారంభించామని తెలిపారు. ఖైదీల్లో మత్తు అలవాట్లను మాన్పించేందుకు ‘నివృత్తి’ కేంద్రాలను, చదువుకునే వారి కోసం ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని, మాజీ సైనికులు మరియు 100%



### చెల్లి నిర్మాత...అన్న హీరోగా బరిలోకి

## వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్

### మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన

బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## దురంధర్-2 ఓ చెత్త సినిమా

## అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ




ధురంధర్ 2' సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ 'తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు.

ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికిరాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా? అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి చెప్పారు.

# అర్హతతో సాధించుకున్న స్థానం మనది

చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి తనలోని భావాలను బహిరంగంగా వ్యక్తం చేశారు నటి సమంత. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఇండస్ట్రీలో మహిళల స్థితిగతులతో పాటు చిత్ర పరిశ్రమ గురించి తన అభిప్రాయాల్ని పంచుకున్నారు.

"మహిళలు తమ చుట్టూ ఉండేవారి సౌకర్యం కోసం తమ అభిప్రాయాలను, షెడ్యూళ్లను, చివరికి ఆశయాల విషయంలో కూడా సర్దుకుంటున్నారు. అంతేకాదు అలా చేసిన వాటిని త్యాగంలా కూడా భావించడం లేదు. సారీ చెప్పాల్సిన పరిస్థితి ఎదురైతే



పురుషుల కంటే స్త్రీలే పది రెట్లు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని మీకు తెలుసా? ప్రతి చిన్న విషయానికీ సారీ చెప్పే అలవాటును ఇకనైనా ఆపాలి. మనం మన స్థానాన్ని అర్హతతోనే సాధించుకున్నాం. కాబట్టి ఎవరైనా ప్రశంసించినప్పుడు దాన్ని గర్వంగా స్వీకరించడానికి మీరు అర్హులు. అది మీరు కష్టపడి సంపాదించుకున్న గౌరవం. దాన్ని అనుభవించే హక్కు మీకు ఉంటుంది".

"చిత్రపరిశ్రమలో తమను తాము నిరూపించుకోవాలన్నా నటీమణులు ప్రతిదానికి రెట్టింపు కష్టపడాల్సి వస్తుంది. అంతేకాదు వారు నటించే చిత్రాల్ని ప్రత్యేకంగా ఓ విభాగంగా చూడటం ఆపి వాటిని కూడా అన్ని సినిమా కథల్లా అనుకునే రోజు రావాలి. తెరపై మహిళా పాత్రలు కేవలం హీరోకు సహాయపడేవిగా లేదా ఆయనలో ధైర్యాన్ని నింపేలా మాత్రమే కాకుండా స్వతంత్రంగా నిలబడేలా శక్తిమంతంగా ఉండాలని కోరుకుంటున్నా. నిజజీవితంలో ఉండే మహిళల్లాగే భిన్నమైన మనస్తత్వాలతో తీర్చిదిద్దాలి. షూటింగ్ సెట్స్‌లో మహిళల భద్రత గురించి కేవలం ఒకసారి మాట్లాడుకునే విషయంగా కాకుండా పరిశ్రమలో ఒక ప్రాథమిక అంశంగా పరిగణించాలి. ప్రతి నటి సెట్‌లో పూర్తి భద్రతా భావంతో చేసే పని వాతావరణాన్ని కల్పించాలి".

"కష్ట సమయాల్లో సృజనాత్మకత పూర్తిగా నశించిపోదు. అది కొంతకాలం నిద్రావస్థ స్థితిలో ఉండొచ్చు. కానీ, అది తిరిగి స్పృహలోకి వచ్చినప్పుడు మాత్రం మరింత భిన్నంగా, లోతుగా అన్వేషించే స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇక్కడ అలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న మహిళలతోపాటు.. 'నేను ఇది చేయలేను' అని అనుకుని.. తర్వాత కష్టమొచ్చినా, కన్నీళ్లు తుడుచుకుని అయినా సరే ఆ పని పూర్తి చేసిన ప్రతి ఒక్కరినీ నేను అభినందించాలని అనుకుంటున్నాను. ఇది చిన్న విషయం కాదు. ఇదే మన సర్వం" అని అన్నారు. త్వరలోనే 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది సమంత.

"సినిమా రంగంలో ఒక మహిళ నిలదొక్కుకోవాలంటే అపారమైన ధైర్యం కావాలి. అందుకే దీన్ని ఎంచుకున్న ప్రతి మహిళా తాను నిజంగా అర్హురాలని ప్రశంసలు పొందాలని కోరుకుంటున్నాను. భారతీయ సినీరంగంలో కెరీర్ సురక్షితమనుకొని ఎవరూ



ఎంచుకోరు. దీనిలో ఉద్యోగ భద్రత? పని గంటలు? తిరస్కరణ? ఆత్మన్యూనత భావం? ఇలా చాలా ఉంటాయి. వాళ్లు కాదని చెప్పినా అది వ్యక్తిగతమైన విషయమే! ఇవన్నీ చూసి కూడా ఇండస్ట్రీలో అవును నాకు ఇదే కావాలని చిత్రసీమలోకి వెళ్లాలనుకునే మహిళలకు అసాధారణమైన ప్రతిభ కావాలి".

# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం

### హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో

దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో



చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం



పీక్స్‌లో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సక్సెస్ సమయంలో టీమ్ సభ్యులను సోషల్ మీడియా నుంచి దూరం పెట్టడం వెనుక అసలు కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. రిషబ్ శెట్టి ఈ అంశంపై స్పందించే వరకు ఈ సస్పెన్స్ కొనసాగడం ఖాయం.

## సమాధానం తెలుసుకోవడానికి సిద్ధమా!

ఇటీవలే విడుదలైన 'ధురంధర్ 2'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్. ఇప్పుడాయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'ఆఖ్రీ సవాల్'. మరాఠీ చిత్రం 'పికాసో'కు జాతీయ అవార్డు సాధించిన దర్శకుడు అభిజీత్ మోహన్ వరాంగ్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. తాజాగా 'ఇండియా ఎప్పుడూ అడగడం ఆపని ప్రశ్నకి... సమాధానం తెలుసుకోవడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ఈ చిత్ర విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. మే 15న థియేటర్లలో విడుదల కానుందని పేర్కొంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని ఆవిష్కరించింది. ఈ సినిమాలో సమీరా రెడ్డి, అమిత్ సాధ్, త్రిధా చౌదరి, నీతూ చంద్ర తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



## కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,మార్చి,29,2026

## వ్యర్థరహిత జీవన విధానం నిర్మిద్దాం..!






**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి**

చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "వ్యర్థాలను మూలంలోనే వేరు చేయడం మరియు వ్యర్థరహిత జీవన విధానం" అనే అంశంపై స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మన రోజువారీ జీవనంలోనే వ్యర్థాలను వేరు చేస్తే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవచ్చని చెప్పారు.

స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్రకోఆర్డినేటర్ డాక్టర్ ఎ.వి.ఆర్మరియు అధ్యాపకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో మంచి అవగాహన పెంపొందించుకొని, విద్యార్థులందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీర్లంకపల్లి శ్రీ రామాలయానికి టిటిడి నిధులు

### శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.9,95, 601లు చెక్కును అందించిన ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ





**గోకవరం.జనసముద్రం న్యూస్ మార్చి 28.**

గోకవరం మండలం వీర్లంక పల్లి గ్రామంలో ఉన్నటువంటి పురాతన శ్రీ రామాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ రూ 9,95,601/లు చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ కి అందజేశారు.హిందూ ధర్మ పరిరక్షణకు శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. హిందూ ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తానని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా వీర్లంక పల్లి శ్రీ రామాలయానికి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. హిందూ కార్యక్రమాల కొనసాగింపు భాగంగానే నియోజవర్గంలో అనేక దేవాలయాలకు మహర్దశ చేకూరిందన్నారు.

ఈ కార్యక్రమంలో వీర్లంకపల్లి వెలుగు స్కూల్ చైర్మన్ సుంకరరాజు, భావన పోసేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామాలయం అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే నెహ్రూకు వీర్లింక పల్లి ప్రజల తరపున ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవాడలో జరిగిన ఐజేయూ 11వ ప్లీనరీలో పాల్గొన్న మాచర్ల జర్నలిస్టులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 28;**

విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో 27,28,28 తేదీలలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగే 11వ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయూ) ప్లీనరీలో భాగంగా రెండవ రోజైన శనివారం మాచర్ల నియోజకవర్గంలోని పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొనటం జరిగింది.

## 12,116 రూ.లకు లడ్డును కైవసం చేసుకున్న కంభంపాటి అనిల్ కుమార్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 28;**



శ్రీరామనవమి పండుగ సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల రామాలయం దేవస్థానంలో సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా ఆలయం కమిటీ వారు ఏర్పాటు చేసిన లడ్డు వేలం వేయగా లో 12,116 రూ.లకు మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ కైవసం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కంభంపాటి చంటి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు మరియు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## మద్దిరేవుల సచివాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు






**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 28**

లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల సచివాలయం నిత్యం అటు బూడిదగుంట పల్లె, కాకులవరం గ్రామ ప్రజలు సచివాలయం వస్తుంటారు. వేసవి కారణంగా దాహార్తి తీర్చే క్రమంలో మద్దిరేవుల గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , గ్రామ సచివాలయ సిబ్బంది సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మద్ది రేవుల గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి రజనీష్ రెడ్డి తెలిపారు. అంతేకాక గ్రామంలో ఉన్న పశువుల త్రాగు నీటి తొట్లను శుభ్రం చేసి నీటితో నింపారు. వేసవి తాపానికి పక్షులు కూడా ఇబ్బంది పడకూడదని మట్టి పాత్రల్లో నీరు పోసి భవనాలపై ఉంచారు. అనంతరం మద్దిరేవుల గ్రామంలోని రెడ్డివారిపల్లె నందు త్రాగునీటి బోర్లలో భూగర్భ జలాలు తగ్గిందన్న విషయం తెలుసుకొని అక్కడ త్రాగునీటి బోర్లను పరిశీలించారు దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. దీనితో గ్రామంలోని ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బూడిదగుంటపల్లె, కాకులవరం పంచాయతీ అభివృద్ధి అధికారి వేణుగోపాల్, మరియు ఏ ఎన్ ఎం విజయ కుమారి డి. ఏ జిలన్ బాషా, వెల్ఫేర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కే సుభాషిని పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**- తక్షణమే ఎఫ్ఐఆర్.కేసు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలనీ ప్రజా సంఘాలు దళిత సంఘాలు పోలీసులను డిమాండ్ చేశారు**

**- దాడి ఘటనపై ఈరోజు స్థానిక జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నిరసనకు పలు ప్రజా సంఘాలు, మద్దతు తెలిపాయి.**



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 28**

జంగారెడ్డిగూడెం మార్చి 28 శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎస్.కె సుభాషిని పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని నిరసన తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, షేక్ సుభాషిణి మహిళా నాయకురాలు ఆమెపై దాడి ని ఖండించారు

ప్రజా సంఘాలు , నాయకులు మాల మహానాడు రాష్ట్ర ఎస్సీ సెల్ లీగల్ కార్యదర్శి తొర్లపాటి శ్రీనివాస్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మానుకొండ జీవరత్నం డివైఎఫ్ఐ కార్యదర్శి, జి సూర్యకిరణ్, సెంట్రల్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షురాలు ఎండి సలీమా , తోటి వికలాంగుల సోదరులు మాట్లాతూ ఆమె వికలాంగురాలు ప్రజా పోరాటాల మహిళ ఆమెపై జరిగిన ఈ దాడి అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు అక్కంపేట గ్రామంలో వ్యవసాయ పొగాకు బేరన్ వద్ద పనులు చేస్తూ పొగాకు ఎక్కిస్తున్న


సందర్భంలో భూస్వాములు మందపాటి గణేష్ మందపాటియశ్వంత్ మందపాటి తనుజ మందపాటి రాజేశ్వరి , మందపాటి మౌనిక మందపాటి దేవి మందపాటి బేబీ మందపాటి మందపాటి ఉష కొంతమంది మహిళలతోవచ్చి దాడి చేశారని మండిపడ్డారు మండలంలో శ్రీనివాసపురం అక్కంపేట గ్రామాల రైతులు పేరెల్లిపోయారని కూలీలపై దాడులు చేయటం హత్యలు చేయడం వారికి అలవాటుగా మారిపోయిందని , గతంలో ఇదేవిధంగా రైతులు దగ్గర పనిచేసే వారిపై హత్యలు చేసి చెర్లో పాడేయటం వారికి ఏమీ కొత్త కాదని తర్వాత కేసులు మాఫీ చేయటం వారికి వెన్నతో పెట్టిన విద్య లాగా మారిందని దుయ్యబట్టారు దాడి జరిగి పది రోజులు కావస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దాడి చేసిన వారిని శిక్షించాలని కానీ ఇంతవరకు కేసు ఎందుకు నమోదు చేయలేదని పోలీసులను ప్రశ్నించారు దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, తక్షణమే కేసు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు.

నిరసనలో పాల్గొన్న వారు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

బాధితురాలైన ఆమెకు న్యాయం చేయాలని, భద్రత కల్పించాలని, దోషులను శిక్షించాలని వారు కోరారు.

ఈ సందర్భంగా బాధితురాలు ఎస్కే సుభాషిని మాట్లాడుతూ, నా పై జరిగిన దాడి విషయమై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వికలాంగులపై ఈ విధంగా దాడి చేయటం సరికాదు అని దాడి జరిగి 9 రోజులు కావస్తున్నప్పటికీ పోలీసులు స్పందించలేదని దీని వెనుక రాజకీయ నాయకులు ఉండి నడిపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు కనుక పోలీసులు కేసు నమోదు చేయడం లేదనిఆమె తెలిపారు, రాజకీయ నాయకులు కావాలని దాడి చేయించారని ఆమె వాపోయింది వెంటనే నాపై దాడి చేసిన వారిపై వికలాంగుల చట్టం 2016 చట్ట ప్రకారం 92 సెక్షన్ అధర్ సెక్షన్లు పెట్టి వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాబత్తుల రవి, పిల్లి పోతురాజు భరత్ అశోక్, పఠాన్ మస్తాన్, యశోద ,జ్యోతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేణుగణ అలంకారంలో భక్తులకు అభయ ప్రదానం చేసిన కోదండ రాముడు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 28:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా, రెండవ రోజు శనివారం ఉదయం స్వామివారు సుందరమైన వేణుగణ అలంకారంలో ప్రత్యక్షమై, ఆలయంలోని నాలుగు మాడ వీధులలో భక్తులకు అభయ ప్రదానం చేశారు.ఉదయం 7:30 గంటలకు ఈ మహత్తర ఊరేగింపు ప్రారంభమైంది. భక్త బృందాలు సాంప్రదాయ చెక్క భజనలు, కోలాటం వాయిస్తూ స్వామివారి కీర్తిని గానం చేస్తూ ఊరేగింపును అనుసరించాయి. మంగళ వాద్యాల శుభనాదరణ మధ్య, ఈ ఊరేగింపు పండుగ వాతావరణంలో, ఉత్సాహభరితంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతి సమర్పించి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ఉదయం 11:00 గంటలకు ఆలయంలో స్నపన తిరుమంజనంకార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, చందనంతో పవిత్ర అభిషేకం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ ప్రశాంతి, ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ పూజారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారుల విద్యాభివృద్ధే లక్ష్యం

**పుల్లల చెరువు,మార్చి 29 జనసముద్రం న్యూస్.**





చిన్నారుల విద్యాభివృద్ధే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయని అంగన్వాడీ కార్యకర్త హెప్సిబా అన్నారు.పుల్లల చెరువు లోని ఎస్సి 2 అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం విద్య పట్ల అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.3 నుంచి 5 సంవత్సరాల వయస్సుగల చిన్నారులు విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేకంగా ఈ వేడుకలను నిర్వహించారు.చిన్నారుల మానసిక,శారీరక అభివృద్ధికి ప్రాథమిక విద్య ఎంత ముఖ్యమో తెలియజేస్తూ గ్రామస్థుల సమక్షంలో ఉత్సాహాభారిత వాతా వరణంలో కార్యక్రమాలను నిర్వహించారు.

చిన్నారులఆటలు,పాటలు వినోదాత్మక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఆదర్శప్రాథమిక పాఠశాల వేముల.కోటేశ్వరరావు ముఖ్య అతిథి గా హాజరై,5 సంవత్సరాలు పూర్తయిన విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.మూడు సంవత్సరాలుపూర్తిచేసుకున్నచిన్నారులతల్లిదండ్రుల ను ఆహ్వానించితమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని ప్రోత్సహించారు.

గ్రామంలో చిన్నారుల విద్యాభివృద్ధికి ఇది ముఖ్యమైన అడుగు అని అంగన్వాడీ కార్యకర్త హెప్సిబా అన్నారు.ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను భాగంగా తీసుకొని,ప్రతి చిన్నారికి ప్రాథమిక విద్య అందేలా కృషి చేస్తామన్నారు.

తల్లిదండ్రులకు పిల్లల పోషణ,ఆరోగ్యం, విద్యపట్ల బాధ్యతలపై అవగాహన కల్పించారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ప్రారంభ దశ నుంచి విద్య నందించాల్సిన అవసరం ఉందని హెప్సిబా తెలిపారు.తమ పిల్లల విద్య పై తల్లిదండ్రులు ఆసక్తి చూపించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామ పెద్దలు కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీనాయక్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ముఖ్యఅతిథిగా యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ మార్చి 28**





మండల కేంద్రంలోని రెడ్డివారి పల్లి పంచాయతీ నందివాండ్లపల్లి లో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.ఏం.డి. షఫీ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, మార్కెట్ చైర్మన్ షఫినాయక్ ప్రారంభించారు. అనంతరం యనమల మోహన్ మాట్లాడుతూ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కాబట్టి పశు వైద్య శిభిరాన్ని, ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందించే మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, మార్కెట్ చైర్మన్ షఫినాయక్, క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం, మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవానంద రెడ్డి, పశు వైద్య అధికారి బెనర్జీ, మార్కెట్ కమిటీ మెంబర్ కృష్ణయ్య, టిడిపి నాయకులు సిద్దక వెంకట్రాంరెడ్డి, బాలే పెద్ద రెడ్డెయ్య యాదవ్, బాబు, డీలర్ అన్వర్ భాష, మసూద్, అహ్మద్, అనిల్, నాగేశ్వర, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఐజేయూ 11వ ప్లీనరీ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు




**జనసముద్రంన్యూస్, మార్చి 28:**
విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) 11వ ప్లీనరీ కార్యక్రమంలో ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జలవనరుల శాఖ మంత్రి రామా నాయుడు, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పలువురు ఐజేయూ సభ్యులు మరియు పలువురు జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రాములోరిని దర్శించుకున్న ఎంపీ మిధున్ రెడ్డి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 28:**
ఒంటిమిట్ట కోదండ రాముని రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా వారికి ఆలయ లాంఛనాలతో అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ రంగమండపంలో సేదతీరి స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. వీరిని ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీమంతం కార్యక్రమానికి హాజరైన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 28**
లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి గ్రామం కి చెందిన టిడిపి నాయకులు రామిరెడ్డి ప్రతాపరెడ్డి ఆహ్వానం మేరకు...వారి కోడలు (పవన్ కుమార్ రెడ్డి భార్య) శిరీష శ్రీమంతం కార్యక్రమానికి విచ్చేసి అక్షింతలు వేసి, ఆశీర్వదించిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మోహన్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ , టిడిపి నాయకులు ఆరీఫ్ , కావలి ఆంజనేయులు ,భాస్కర్ రెడ్డి మండ్ల రామాంజనేయులు , టీచర్ రామచంద్ర,జెకె ట్రైలర్,రజాక్, చింతకుంటపల్లి బాబు, డీలర్ అన్వర్ భాష, నస్రుద్దీన్,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) 11వ ప్లీనరీ లో పాల్గొన్న ఎంపీ లావు




విజయవాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ప్లీనరీలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొనటం జరిగింది.
ఈ కార్యక్రమంలో పలువురు ఐజేయూ సభ్యులు, ఏపియూడబ్ల్యూజే సభ్యులు కూడా పాల్గొన్నారు.

# నేడే కంబదూరులో 29న ఉచిత మెగా వైద్యశిబిరం



**కుందుర్పి,మార్చి, 28,జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన కంబదూరులో స్థానిక ఎంపీపీ యస్, పాఠశాలలో ఈనెల మార్చి29న వివేకానంద మిషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరంను ఉదయం 8గం,ల నుంచి సాయంత్రం 5గంటల సమయం వరకు ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన నిర్వహిస్తున్నట్టు లాయర్,బి,కె, మల్లారెడ్డి, శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.ఈ ఉచిత మెగా వైద్యశిబిరంలో ఎముకలు మరియు కీళ్ల నొప్పులకు ఉఛిత మందులు ఇవ్వబడును అని వివరించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి మండల పరిధిలోని బసాపురం గ్రామ వాసులైన తమ తల్లిదండ్రులు స్వర్గస్తులైన విశ్రాంతి పొందిన విఆర్ఓ ప్రమిళ రామలింగారెడ్డిల జ్ఞాపకార్థం కోసం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా వైద్యశిబిరంను కంబదూరు మండలంలోని ఎముకలు మరియు కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ ప్రత్యేక వైద్య శిబిరం కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వైద్యాధికారి మదనపల్లె బలరామ రెడ్డి విచ్చేస్తున్నారు అని తెలిపారు.

# సమాజానికి పట్టిన పీడ వైసీపీ..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్,మాచర్ల, మార్చి 28;**
ఏపీ సమాజానికి పట్టిన పీడలా జగన్ రెడ్డి పార్టీ వైకాపా దాపురించిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు. ఏపీ రాజధాని అమరావతి కి చట్టబద్దత పై ఒక్కరోజు ఏర్పాటు చేసిన అసెంబ్లీ సమావేశంలో శనివారం ఆయన పాల్గొని, మీడియాతో మాట్లాడారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర భవిష్యత్ ను జగన్ సర్వనాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల ఎకరాలు భూమిలిచ్చిన రైతులను అష్టకష్టాలకు గురిచేసి, వారిని అన్నీ విధాలుగా హింసించారని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా రాజధానులు మార్చుకుంటూ పోతే ప్రగతి, పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన ఎలా సాధ్యపడుతోందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అకుంఠిత దీక్షా, కృషి, పట్టుదలే నేటి ఒకే దేశం, ఒకే రాజధానిగా అమరావతి చిరస్థాయిగా నిలిచిపోతోందని ఆయన పేర్కొన్నారు. శాశ్వత రాజధానితోనే ఏపీ అభివృద్ధి ముడిపడి ఉందన్నారు. కేంద్ర చట్టబద్ధతతో త్వరలో శాశ్వత రాజధాని అమరావతిలో ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటూ, పండుగ చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భక్తులతో రద్దీగా మారిన చిన్న వెంకన్న క్షేత్రం.




**జన సముద్రం న్యూస్ ,మార్చి 28**
**ఏలూరు జిల్లా , ద్వారక తిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం, అలివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్ దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్ కౌంటర్లు, కళ్యాణ కట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదానం భక్తులతో రద్దీగా మారాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకి త్రాగునీరు అందజేశారు. శ్రీవారి నిత్య కల్యాణంలో 102 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాల శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్యనిర్వాహణ అధికారి యర్రం శెట్టి భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# దాతల ఔధార్యంతో పేదల ఆకలి తీరుస్తున్న శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 28;**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గత 21 నెలల నుండి ప్రతి శనివారం 300 మందికి అన్న ప్రసాద భోజనాలకు ఈరోజు దాతలుగా చిటిప్రోలు ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని ధనలక్ష్మి, శివ సాయి ఆర్యభవన్ మంగళగిరి. వున్నం లక్ష్మీనారాయణ ధర్మపత్ని రమణ చింతపల్లి వాస్తవ్యులు, తిరివీధుల సాయి మణికంఠ ధర్మపత్ని విజయలక్ష్మి,మేళ వాగు వాస్తవ్యులు ఈవారం దాతలుగా సహకారాలు అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు అన్న ప్రసాద మహిళ కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, కోట వరలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, సముద్రాల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులు పసుపు జెండా పండగని ఘనంగా నిర్వహించండి యనమల మదన్మోహన్



**జనసముద్రంన్యూస్, మార్చి 28;**
లక్కిరెడ్డిపల్లి మండలం లో ఉన్నటువంటి గ్రామంలో ఉన్న ప్రతి పల్లెలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పసుపు జెండా పండగని ఘనంగా జరపాలని సూచించాడు మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న కార్యకర్తలు ప్రజలు 9 గంటల లోపల జెండాను ఆవిష్కరించి లక్కిరెడ్డిపల్లి మండలం ఆఫీస్ దగ్గరికి చేరుకోవాలని ఆయన సూచించాడు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నాడు

# ఇంటి పన్నుల వసూళ్ల వేగవంతం



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి మార్చి.28.**
నెలాఖరు కావడంతో మండలంలోని పంచాయతీలలో హౌస్ ట్యాక్స్ వసూళ్ల కార్యక్రమం వేగవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.డి. ఇమ్రాన్, ఏఎంసీ చైర్మన్ శ్రీ పోట్లూరి రవి పాల్గొన్నారు. గ్రామాల్లో హౌస్ ట్యాక్స్ వసూళ్లను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని వారు సూచించారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి హౌస్ ట్యాక్స్ వసూళ్లు కీలకమని, ప్రజలు సమయానికి పన్నులు చెల్లించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.
28జిడివి62 : పన్నుల వసూళ్లను పరిశీలించిన ఎంపీడీవో ఇమ్రాన్

# చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు దుర్మరణం..!



**జనసముద్రం న్యూస్, చిత్తూరు, మదనపల్లి, 28 మార్చి :-**
తెలంగాణ వరంగల్ జిల్లాకు చెందిన కుటుంబం కారు లో బెంగళూరు నుంచి తిరుపతి వెళ్తుండగా బంగారుపాళ్యం మండలం శేషాపురం వద్ద, ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి గుద్ది అక్కడిఅక్కడే భార్య భర్త మరియు కుమార్తె అక్కడికి అక్కడే మృతి చెందారు. మృతులు వరంగల్‌కు చెందిన శ్రీధర్‌రావు, లక్ష్మి, ఆద్వికగా గుర్తింపు. కారు వేగానికి బస్సు కిందకు దూరిపోవడం తో కట్టర్ల సహాయం తో బస్సు మరియు కారు భాగాలను కత్తిరించి మృతదేహాలను వెలికి తీశారు.

# ఐజేయు 11వ ప్లీనరీకి హాజరైన దుర్గి మండల పాత్రికేయులు




**జనసముద్రంన్యూస్, దుర్గి, మార్చి 28;**
విజయవాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) 11వ ప్లీనరీ కార్యక్రమానికి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలానికి చెందిన పాత్రికేయులు బయలుదేరి వెళ్లారు.

## రామాపురం ఉపవిద్యుత్ ప్రాంగణం ఫోన్ నెంబర్ మార్పు చేయబడింది ట్రాన్స్కో ఏ ఈ శ్రీనివాసులు రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 28**
మండల కేంద్రమైన రామాపురం లో ఉన్న ఉప విద్యుత్ ప్రాంగణం (సబ్ స్టేషన్ ) ఫోన్ నెంబర్ మార్చడం జరిగిందని ట్రాన్స్కో ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ముందు ఉన్న ఫోన్ నెంబర్ సరిగా పని చేయకపోవడం వలన రైతులకు, వినియోగదారులకు సమస్యగా ఉన్నందువలన ఆ ఫోన్ నెంబర్లు మార్చడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం ఉన్న నెంబర్ 8977700497 విద్యుత్ వినియోగదారులు ప్రజలు విద్యుత్ సమయపాలన కోసం, సమస్యల కోసం ఈ నంబర్ను సంప్రదించగలరు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రపై అవగాహన




**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి 28.**
మండలంలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమం భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు, పంచాయతి సిబ్బంది, స్వర్ణగ్రామం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో శుభ్రత చర్యలు, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎం.డి. ఇమ్రాన్ మాట్లాడుతూ మండలం మొత్తం వ్యర్థరహిత మండలంగా తీర్చిదిద్దాలని, ప్రతి గ్రామంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.
గుడ్లవల్లేరులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ పోట్లూరి రవి హజరై మాట్లాడుతూ స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతిజ్ఞతో పూర్తయిన
ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.
28జిడివి:63 ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో ఇమ్రాన్

# గ్రామంలో ఊరేగుతున్న రాములోరు. పుల్లల చెరువు లో రాములోరి గ్రామోత్సవం.



**జన సముద్రం న్యూస్ ,మార్చి 28 పుల్లల చెరువు .**
శ్రీరామ నవమి పండుగ సందర్భంగా రెండవరోజు శనివారం మండల కేంద్రమైన పుల్లల చెరువులో శ్రీ సీతా రామ చంద్రస్వాముల గ్రామోత్సవం వైభవంగా జరిగింది. గ్రామంలో ఉత్సవ మూర్తులను ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.స్వామి వారి ఊరేగింపులో భజనలు,పాటలు గ్రామస్తులను అలరించాయి.పు ర వీధులలో జై శ్రీరామ్ నినాదాలు మిన్నుముట్టాయి. కొదండరామస్వామి దేవస్థానం ధర్మకర్త కొర్లకుంట.జానకీ రఘు,మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గోపవరపు.గురునాధం ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ ఎన్నికలు: కరిడి మల్లికార్జున, భంగి రవికుమార్ ఘన విజయం

కళ్యాణదుర్గం జనసముద్రం న్యూస్ మార్చ్ 28

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో 28-03-2026న నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. 202627 సంవత్సరానికి సంబంధించి జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా న్యాయవాది కరిడి మల్లికార్జున, జనరల్ సెక్రటరీగా భంగి రవికుమార్ ఘన విజయం సాధించారు.

అధ్యక్ష పదవికి కరిడి మల్లికార్జున గారు, జి.పి. పార్థసారధి, జి.కె. హరి చక్రవర్తి మధ్య జరిగిన పోటీ తీవ్రంగా సాగింది. అయితే సహచర న్యాయవాదుల నుండి విస్తృత మద్దతు పొందిన మల్లికార్జున గారు స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు.

అలాగే జనరల్ సెక్రటరీ పదవికి భంగి రవికుమార్ గారు, దబ్బర కృష్ణమూర్తి పై గెలుపొందారు.



పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, మల్లికార్జున మరియు రవికుమార్ ఇద్దరికీ న్యాయవాదుల నుండి విశేషమైన మద్దతు లభించడం గమనార్హం. భారీ ఓట్ల మెజారిటీతో వీరు విజయం సాధించారు.

విజయంఅనంతరం కరిడి మల్లికార్జున మాట్లాడుతూ, "న్యాయవాదుల సంక్షేమం, కోర్టు ప్రాంగణంలో మౌలిక వసతుల అభివృద్ధి, యువ న్యాయవాదులకు మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టడం నా ప్రధాన లక్ష్యాలు. అందరి సహకారంతో బార్‌ను మరింత బలోపేతం చేస్తాను" అని తెలిపారు.

ఈ ఎన్నికల్లో ఇతర పదవులకు కూడా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా టి. రామాంజనేయులు, లేడీ రెప్రజెంటేటివ్‌గా పీ. శ్రీలత, ట్రెజరర్‌గా కే. శ్రీలక్ష్మి, లైబ్రేరియన్ సెక్రటరీగా టి. హనుమంతరాయుడు ఎన్నికయ్యారు.

కమిటీ సభ్యులుగా పట్టాభి, దాదా కలందర్, పీ. హనుమంత రెడ్డి, కరణం తిప్పేస్వామి గారు ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా బి.కె. నాగరాజు గారు వ్యవహరించారు. ఫలితాల అనంతరం న్యాయవాదులు పరస్పరం అభినందనలు తెలియజేసి, కొత్త నాయకత్వంపై ఆశాభావం వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్‌లో నూతన కమిటీతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశిస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యే అసలైన ఆస్తి: సుగవాసి ప్రసాద్ బాబు





రాయచోటి, జనసముద్రం న్యూస్ మార్చి 28:

పిల్లల ప్రారంభ విద్య వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పునాది రాయి అని విద్యార్థులకు నాణ్యమైన విద్యే ఆస్తి అని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని ప్రీతం రెసిడెన్సీ నందు నిర్వహించిన ఫ్యూచర్ ఆన్ ప్రీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారులి. స్కూల్ కరస్పాండెంట్ కొండూరు రాజశేఖర్ రాజు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రసాద్ బాబు మాట్లాడుతూ..

ప్రిస్కూల్ అనేది కేవలం అక్షరాలు నేర్చుకునే చోటు మాత్రమే కాదని, పిల్లల బుద్ధి, భాషా అభివృద్ధి మరియు సామాజిక నైపుణ్యాల కలయిక అని తెలిపారు.

ముఖ్యంగా నేటి కాలంలో పాఠశాలల్లో పరిశుభ్రత అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని, సురక్షితమైన వాతావరణంలో పెరిగే పిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారని ఆయన అన్నారు,

ఉత్తమ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఫ్యూచరన్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియువారి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు 'జీరో వేస్ట్' కేంద్రాలుగా మారాలి" జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## అన్నమయ్య జిల్లాను వ్యర్థ రహితంగా రూపొందించాలి

జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 28:

జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు వ్యర్థ రహిత (జీరో వేస్ట్) కేంద్రాలుగా మారాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.

శనివారం మదనపల్లి పట్టణంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా శుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని తెలిపారు.

ఈ నెలకు "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్" అనే అంశాన్ని ప్రభుత్వం నిర్ణయించిందని, దానికి అనుగుణంగా విద్యాసంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.పాఠశాలలు,కళాశాలలు,కార్యాలయాల్లో వ్యర్థాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని, వాటిని సరైన విధంగా వేరు చేసి నిర్వహించకపోతే పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు.



తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్, హానికర వ్యర్థాలను వేర్వేరు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.

ఇంజినీరింగ్ కాలేజీలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్, క్యాంటీన్ వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని, ప్రతి సంస్థ తమకు సంబంధించిన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నగదు లేదా వస్తువులు అందించే విధానం అమల్లో ఉందని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

పర్యాటక ప్రదేశాలు, అడవుల్లో చెత్త పారవేయడం వల్ల కాలుష్యం పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా శుభ్రతను పాటించాలని సూచించారు. శు



భ్రత ఒక రోజు కార్యక్రమం కాకుండా రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.

విద్యార్థులు ఈ శుభ్రత సందేశాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి తీసుకెళ్లి ప్రతి ఇంటిని కూడా జీరో వేస్ట్ కేంద్రంగా మార్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, డీఎల్‌డీఓ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో తాజ్ మసూద్, డిప్యూటీ ఎంపీడీవో భారతి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమ పూజలు, చండీ హోమం.





జన సముద్రం న్యూస్ ,మార్చి 28
ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల .

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిది రోజులు పాటు ఐదు లక్షల గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఉత్సవాల్లో భాగంగా శనివారం అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని సామూహిక కుంకుమ పూజలు చేశారు.యాగశాలలో పండితులు చండీ హోమం నిర్వహించారు. ముందుగా తెల్లవారుజామునే దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్ప మాలికలు ,మామిడి తోరణాలు, అరటి బోదెలతో శోభయ మానంగా తీర్చిదిద్దారు.

అనంతరం గర్భాలయంలో కొలువైన అమ్మవారికి అర్చకులు వేదమంత్రోచ్చారణతో కుంకుమ పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి, సూపర్నెంట్ కే వి దుర్గా ప్రసాదు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంతో వసంత నవరాత్రులు ఉత్సవాలు ముగిశాయి.

# ఒంటిమిట్ట కళ్యాణోత్సవ ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన







ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 28:

ఏప్రిల్ 1వ తేదిన ఒంటిమిట్టలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై శనివారం టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కళ్యాణోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో కళ్యాణ వేదిక, హెలిప్యాడ్,ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం అదనపు ఈవో, జిల్లా కలెక్టర్ కలిసి టీటీడీ, జిల్లా అధికారులతో ఆలయ సమీపంలో ఉన్న సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు ఈవో అధికారులతో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుని సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. భక్తులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని చెప్పారు.

ఏర్పాట్లపై భక్తుల నుండి విభాగాల వారీగా అభిప్రాయాలు సేకరిస్తామని తెలిపారు. ప్రతి చిన్న సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

కార్యాచరణ సమర్థవంతంగా ఉండేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, పోలీసు, ఫైర్, ఎన్డీఆర్ఎఫ్, వైద్య, ఏపీఎస్ఆర్టీసీ, ప్రజా సంబంధాల శాఖ తదితర వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణోత్సవానికి పూర్తి సన్నద్ధతతో సమాయత్తంగా ఉండాలన్నారు.

ఎండ తీవ్రతకు భక్తులు డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉండటంతో వైద్యులు ముందు జాగ్రత్తగా అందుకు తగిన విధంగా మందులు, అంబులెన్సులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ, జిల్లా మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల సమస్యలపై సానుకూలంగా స్పందించిన సిఎం చంద్రబాబు నాయుడు




జనసముద్రంన్యూస్, మార్చి 28;

విజయవాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ)11వ ప్లీనరీలో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ఏపీ లోని జర్నలిస్ట్ లకు ఈ ప్రభుత్వం అనుకూలమని, సమస్యలను తప్పకుండా పరష్కరిస్తుందని సభా వేదిక ద్వారా చెప్పారు.

ఈ కార్యక్రమంలో పలువురు ఏపియూడబ్ల్యూజే సభ్యులు, ఐజేయూ సభ్యులు మరియు అధిక సంఖ్యలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సీతానగరంలో కలెక్టర్ కీర్తి చేకూరి ఆకస్మిక పర్యటన

## విద్య - వైద్యం - పర్యాటక రంగాలపై సమీక్ష



పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ కీర్తి చేకూరి



తాబేలు మెట్ట - ఏనుగు కొండ ప్రాంతంలను అధికారులతో కలసి పరిశీలిస్తున్న కలెక్టర్



తూర్పుగోదావరి/సీతానగరం/
మార్చి 28/జనసముద్రం న్యూస్ :


తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం సీతానగరం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, పర్యాటక ప్రాంతాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మొదటిగా పురుషోత్తపట్నం ఎంపీయూపీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, నాణ్యతను పరిశీలించారు.

ఈ సందర్భంగా 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా "జీరో వ్యర్థ జీవనశైలి"పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేయాలని పిలుపునిచ్చారు. తాబేలు మెట్ట ఏనుగు కొండ ప్రాంతాల్లో పి.పి.పి విధానంలో పర్యాటక రిసార్టులు,రెస్టారెంట్లఏర్పాటుకు 7. 5ఎకరాలస్థలాన్నికలెక్టర్‌పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శకులు మరియు రాబోయే గోదావరి పుష్కరాల దృష్ట్యా ఈ ప్రాంతం కీలకమని పేర్కొన్నారు. ఆసక్తి గల వెండర్లు ప్రభుత్వ రాయితీలను ఉపయోగించుకుని పెట్టుబడులు పెట్టాలని కోరారు. అనంతరం సీతానగరం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి పారిశుధ్య లోపాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల కొరత లేకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే వాసుదేవరావు, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, ఎంపీడీవో ఎం. భారతి, ఎంఈఓ స్వామి నాయక్, ఈవోపీఆర్డి మూర్తి,డాక్టర్ఏవీకే చైతన్య, తదితర మండల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాముల ఉభయం ఘనంగా పాపూరు సుజినమ్మ, పామూరు రామసుబ్బారెడ్డి దంపతులు





పాపి రెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 28

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో సీతారాముల కళ్యాణం ఉభయం ఘనంగా జరిపించిన భక్తులు పామూరు సుజనమ్మ పామూరు రామసుబ్బారెడ్డి దంపతులు గ్రామంలోని మహిళా భక్తులు ప్రతి ఇంటి నుండి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతంగా జరిపించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చల్ల విజయ భారతి రెడ్డి, చల్ల లక్ష్మీకర్ రెడ్డి దంపతులు మరియు,ముక్క చెంగల్ మనోహర్ రెడ్డి, పామూరు వెంకట నర్సారెడ్డి , పామూరు చంద్రారెడ్డి నూరి వెంకటరెడ్డి, అక్కిరెడ్డి సుబ్బారెడ్డి, చల్లా సుధాకర్ రెడ్డి, వడ్డి వెంకటరెడ్డి, పి. రాజమ్మ పి. చిన్న చెంగల్రెడ్డి దంపతులు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల కటాక్షం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 28:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్నఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులను కటాక్షించారు.
భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.
ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం'అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని



స్వామివారు అధిరోహిస్తారు.
ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో నీటి తిప్పలు తీరుస్తున్న సర్పంచ్ రవి

**-కొన్నేళ్లుగా నిరూపయోగంగా ఉన్న బోర్లు రిపేర్**
**-కొత్త మోటర్ల బిగింపు**



**జనసముద్రం న్యూస్ మార్చి 28: డిండి :**
నల్లగొండ జిల్లా గుండపల్లి డిండి మండల కేంద్రంలో ఎండల తీవ్రత,నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ నల్లగంతుల రవి పలు కాలనీలలో కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న బోర్లను బోర్ వెల్స్ తో కడిగించి శనివారం కొత్త మోటార్లను ఫిట్టింగ్ చేయించి గ్రామ ప్రజల నీటి కష్టాలను తీర్చారు.సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడి పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి రషీద్, కాసుల ఐలేష్ చారి,మూడవత్ జైపాల్,ఆరెకంటి యాదగిరి, మక్తర్,తుమ్మల మాధవరెడ్డి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులపై దాడిచేసి వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

**- దాడి చేసింది దగ్గరి బంధువే**
**- వివరాలు వెల్లడించిన ఎస్పీ శ్రీనివాసరావు**




**జనసముద్రం న్యూస్,**
**చిన్న శంకరంపేట మండలం, మార్చి 28, మెదక్ జిల్లా:**
పట్ట పగలు వృద్ధ దంపతులపై దాడి చేసి దోపిడికి పాల్పడిన కేసును 48 గంటల్లో చేదించినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ. ఈనెల 25న చిన్నశంకరంపేట మండలం పరిధి జంగరాయి గ్రామానికి చెందిన తుమ్మల అంజయ్య (85) సావిత్రమ్మ (80) వృద్ధ దంపతులపై దుండగులు ముసుగు వేసి బైక్ బంపర్ రాడుతూ దాడి చేసి, 4.5 తులాల బంగారు ఆభరణాలు దోచుకుని వెళ్లారు. అదనపు ఎస్పీ మహేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈనెల 28ఉదయం తూప్రాన్ బస్ స్టాప్ లో అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని పోలీసులుఅదుపులోకి తీసుకొని విచారించగాడనేరాన్ని చేసినట్లు ఒక్కుకున్నాడు. అతని వద్ద చోరీ చేసిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.
నిందితుడు అప్పులను తీర్చేందుకు ఈ దోపిడీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కేసు చేదన వేగంగా చేసిన తూప్రాన్ డిఎస్పి నరేందర్, రామాయంపేట సిఐ వెంకట రాజాగౌడ్ , చిన్న శంకరంపేట ఎస్సైనారాయణ, సిసి ఎస్ రక్షకబటులను ఆయన అభినందించారు. దాడికి పాల్పడిన నిందుతుడు వెంకట నారాయణ వృద్ధులకు చాలా దగ్గరి బంధువని ఎస్పీ తెలిపారు.


# తాజ్ పూర్ లో ఘనంగా 'శ్రీరామనవమి'వేడుకలు జరిపించిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

## అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవం..




**జనసముద్రం న్యూస్,మార్చి 28 యాదాద్రి భువనగిరి జిల్లా:**
దితాజ్ పూర్ లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయం లో ముత్యాల పందిరిలో, మామిడి తోరణాలు, పూల మాలల అలంకరణలతో ఎంతో సుందరంగా ముస్తాబు చేసి,భువి నుండి దివికి దిగివచ్చారా అన్న విధముగా,పురోహితుల వేద మంత్రాలతో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం గ్రామ ప్రజలందరి సమక్షంలో అంగరంగ వైభవంగా, ఎంతో కన్నుల పండుగగా జరిగింది.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీ సీతా రాముల దివ్య ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.. తదుపరి గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మరియు పాలకవర్గం ఏర్పాటు చేసిన 'అన్న ప్రసాద వితరణ'కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది..
ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు, పల్లెపాటి క్రిష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు,షేక్ అహ్మద్, మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామంలో ని అన్ని యూత్ ల యువకులు, మహిళ లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొనడం జరిగింది.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram